'ఏం నాచమ్మొదినా. బాగుండవ. మంచిగ పండగ సమయానికి వచ్చినవులే. కొడుకు బుచ్చయ్య పాణం బాగ లేదంటనే. ఇప్పుడెట్లున్నది?'

ఊర్ల దిగంగనే వాళ్ళ చుట్టం మందలించింది.

చేతుల్లో బరువు సంచులుంటే ఒకటందుకుంది. ఇద్దరూ మాట్లాడుకుంట నడుస్తున్నరు.

'ఏం బాగో, ఏందో. ఏం అర్థమయిత లేదు. ఇంజమూర్లుంటే సక్కంగుంటడు. ఊర్ల ఉన్న ఇరవైఏండ్లు ఎన్నడన్న గింత నెత్తినొప్పని అన్నడ. లే. పట్నమెల్లిండు. రోగాలు షురూ. గా ఇందిరమ్మను సంపిన్రు చూడు, అప్పుడు పోయిండు పట్నం. గప్పుడు పట్నంల కర్ఫే కూడ ఉండింది. అప్పట్నుంచి వీంతోని నాకో సెరగాదాయె. నేను చెప్పినట్లు ఇంటే ఎన్నడో బాగుపడు. ఇంటడా? నేను లేకుంటె వాడెన్నడో సచ్చు. లేదంటే, బజార్లపొంటి అడక్క తినెటోడు. వీడి జన్మమంతా నాకు కష్టమాయె. నేను చస్తేనే నా పీడ విరగడయ్యే ట్టుంది... అయ్యో మా ఇల్లు చూడు. ఎట్లున్నదో. పడావు పడ్డట్టున్నది. ఇల్లంతా శుద్ధి చేసుకుందమనే నేను ముందుగాల వచ్చిన'.

ఆమె చేతిలోని సంచందుకుంది నాచమ్మ.

'బిడ్డ దావులమ్మ. పిల్లలు నీతానే ఉన్నర? ఆ మొగుడు ముండాకొడుకు ఏమన్న తోల్కపోయిండా?'

'మాతానే ఉన్నరు. వాళ్ళతోటి తెగతెంపులయినయ్. దావులమ్మ, దాని పిల్లలు, పెద్దబిడ్డ, అల్లుడు, వాళ్ళ పిల్లలు అందరొస్తరు పండక్కు. బుచ్చయ్య పెయ్యింతా ఇసంఇసం అయ్యే. దావుల్‌పీర్ల కందూర్లనుకున్న. గా మొక్కు చెయ్యబట్టె నేనొచ్చిన'. ఇంటి తడక తీస్కుంట అన్నది.

ఇంజమూరు ఊరిగేటుకు ఊరికి సరింగా మధ్యనుంటయి దావుల్‌పీర్లు. దర్గ, తొవ్వకే ఉంటది. తాతముత్తాతల నాటి పేద్ద మర్రిచెట్టు నీడనుంటడు దావుల్‌సామి. బాటసార్లు జరంతసేపు ఆరామ్ అయి గింత దాహం తీర్చుకుంటరు. జమానా నుంచి అక్కడ్నే ఉర్సుయిద్ది. రెండుమూడు దినాలు దుకాణాలు పడ్తయి. ఫిబ్రవరి ఫస్టుకు గంధం ఎల్తది.

మొదగాల మొదగాల వాళ్ళూరి కోమటాయన గంధం తీసేది. ఇప్పుడు ఊరి సర్పంచ్, రెడ్డినే తీస్తన్నడు. చార్మినార్ నుంచి ఒంటెను తెస్తరు. రాత్రంతా ఆట్లాడత గంధంను దర్గకాడికి తీస్కపోతరు. గంధం ఎల్లిన తెల్లారి కందూర్లయితయి. జండాలయితాయి. గ ఊరి జాతరా, ఊరిపండగా అదే. దేశంలో ఎక్కడెక్కడికో పోయినోల్లంతా గా పండక్కు ఊరు చేర్తరు. ఊరి ఆడపిల్లల్ని కూడా తోలుకొచ్చుకుంటరు.

'సరే వదిన. నువ్వు ఇంటిని శుద్ధి చేసుకో. మన సాకలోల్లంతా దర్గ గుడికాడ సాఫ్ చేస్తున్నరు. గడ్డి, కంపెచెట్లు బాగా పెరిగినయి. నేనూ అక్కడికే ఎల్తున్న. కొంచెం సేపు అక్కడి గడ్డీగాదం పీకి ఇంటికెల్త... నీ తానికి అన్నం అట్టుకని జరసేపాగి వస్త' అనుకుంట సాకలోల్ల పొలాల దిక్కు ఎల్లింది.

నాచమ్మ ఇంటి తాళం తీసి లోనికెల్లింది.

ఇల్లంతా దుమ్ము కొట్టుకుని ఉంది. ఇంతకుముందు గౌండ్లోల్లు ఉంటిరి. వాళ్ళు స్వంతం ఇల్లు కట్టుకుని ఎళ్ళిపోయినారు. ఆ ఊర్ల అందరికీ ఏవో ఒక ఇల్లులంటూ ఉన్నయి. కానీ చేస్తానికి పనులే లేవు.

కందూర్ సెయ్యాలని నాచమ్మ ఎప్పటినుంచో అనుకుంటున్నది. పైసల సర్దుబాటు ఇంతదాకా అవల. ఇప్పటికీ అవల. పోతును కోస్తనని మొక్కుకున్నది. అదీ జన్మకు అయ్యేట్టు అనిపించల. బుచ్చయ్య పాణం రానరాను దిగజారుతుండె. ఈ యేడు ఎట్లనన్న జేసి గంధంకు ఎల్లాలని గట్టిగా అనుకున్నది. మెడల బంగారు గుండ్లున్నయి. ఆమె వంటి మీద మిగిలిన ఒకే ఒక్క బంగారు వస్తువది. ఎయ్యి రూపాయిలొచ్చినయి. సప్ప కందూరన్న చేయాలని అనుకుని ఎల్లొచ్చింది.

ఇల్లంతా ఊక్కొని, పెండతోని మంచిగ అలుక్కున్నది.

గింతలో చుట్టం కంచంల అన్నం తీస్కొని వచ్చింది.

మంచి సెబ్బర మాట్లాడుకుంట పనులు చేస్కుంటున్నరు.

ఓ కుండనీటిలో ఎర్రమన్ను, ఓ బకెట్ నీటిలో సున్నం నానబెట్టి అన్నం తినసాగింది నాచమ్మ.

గింతలో వచ్చినామె ఎర్రమన్నులో ముంచిన గుడ్డతోని ఇరుపులమ్మట

# సూద్రబుచ్చిగాని బాగోతం

**కథ**

రహమతుల్లా



గంటల కొద్దీ ముచ్చట్లు.
గేటుకాడనే సస్తరు.
సార్లముందు కూకోరాదు.
సార్లముందు బీడీలు తాగరాదు.
సార్లు రాకుంట పండరాదు.
ఇచ్చేది ఎయ్యి రూపాయలు
అనేది కోటిమాటలు.
పేమగా ఒక్కడూ మందలీడు.
అస్సలికి దర్వాజలే తియ్యరు.
పనోల్లు గదమల దగ్గర్నే సావాల.

రాస్తూ 'ఔనొదిన, బుచ్చయ్య గా అపార్ట్‌మెంట్ల వాచ్‌మన్ కొలువే కదూ? అందుల ఏం పనుంటది మీకు?' అని అడిగింది.

బకెట్ల నానబెట్టిన సున్నం బాగా నాని కుతకుతమంటున్నది. పట్నం గుర్తొచ్చి నాచమ్మ గుండెల్లో కూడ అట్లయినది. గుడ్డ చుట్టిన కఱ్ఱను బకెట్లో ముంచి గోడలకు సున్నం కొడుతూ చెప్పసాగింది.

'పైకెక్క. కిందకు దిగ. పైకెక్క కిందకు దిగ.

వీళ్ళ నోట్లో మన్నుబొయ్య. వీళ్ళ నడుములు పట్టుకపోను.

బుచ్చయ్యా బుచ్చయ్య. బుచ్చయ్యా బుచ్చయ్య. లేసింది మొదలు పనులే పనులు.

అద్దీసకరా, ఇద్దీసకరా. అచ్చేయ్, ఇచ్చేయ్.

మెట్లెక్క, మెట్లు దిగ. ఆ సాపుకుపోను, ఈ ఒటలుకుపోను. బోరు సచ్చింది, గడీకిన్ని నీళ్ళేపోసే. పోస్తున్నదో లేదో పైకెళ్ళి చూసిరావాలి. దినామూ మెట్లన్నీ ఊక్కరావాలి. చెత్తవసూలు చేయాలి. కడక్కరావాలి. అసలే కుంటిముండాకొడుకు.

పెయ్యింతా పట్టుకపోతున్నది. రాత్రులేమన్నా పడుకోనిస్తర అంటే అదీ లేదు. ఊర్లకు పొయ్యేటోల్లు, ఊర్లనుంచి వచ్చేటోల్లు. వీళ్ళేగాక స్టూడెంటు పోరగాళ్ళు కొంతమంది. అర్ధరేతిరయినా, ఎవడో ఒక బాదు కావు వస్తడు. తాళం తీసు. గేటు తీసు. మళ్ళీ ఎయ్యను. ఇట్ల వీపా నిస్తడో లేడో మళ్ళీ ఇంకో బాడుకావు. నా బిడ్డ కట్టం ఎవరికి చెప్పుకోను. రవ్వంత కునుకు పడ్తదో లేదో గింతలోకే నల్లా. ఇంట్లనే సస్తరు. ఒక్క ముండా వండిచావదు. నాస్టాలు బైట్నే. అన్నాలూ బైట్నే. ఇడ్లీ తేపో. బిరియానీ కొంటరాపో. చికెన్ పట్రాపో. పార్‌సిల్ అట. పా...ర్‌సిల్.

ఈ ఎడ్డిముండాకొడుక్కి నోరే తిరిగి సావదాయె. సార్లు చిట్టీలు రాసిచ్చుడు. వీడు పాకిట్‌లు పాకిట్‌లు తెచ్చుడు. వాళ్ళు బాగా తినుడు. గింత దినుపో అనన్న అని చావరు.

గంటలు గంటలు లైన్ల నిలబడాల.

కరంటు బిల్లులు. నల్లా బిల్లులు. ఫోను బిల్లులు.

రూపాయి బిల్ల ఒకటి ఈడి మొకాన పడేస్తారు.

ఈ ఎదవ సచ్చినోడికి సిగ్గూశరం ఉంటేగదూ. ఆ బిల్ల తీస్కోకుంటే సస్తడా.

జుర్రుజుర్రు సాయ్ తాగాలా. గప్పగప్ప బీడీలు పీకాల.

ఎదవ బతుకు ఎదవ బతుకైపోయింది.

గింత పన్జేస్తడు. ఉల్టామాట ఎరుగడు. చెప్పిన పనయ్యేంత దాక అదేలోకం. పైపొంటి మాటలు బడ్తడు. ఎదవసచ్చినోడికి నోట్లో నాలుకే లేదు. పతోడు లీడర్‌సాబే. పతోడు ఉద్యోగం పీకేస్తా... పీకేస్తానని బెదిరించేటోడే.

ఒక్కోడు మీనమీనకే వస్తడు.

మాటి మర్యాదుండదు. అరేయ్ తురేయ్‌నే.

మనూరి దొరే నయం. తిట్టినా, ఏదన్నా ఒందుకుంటే గింత బెట్టించేటోడు.

గంటల కొద్దీ ముచ్చట్లు. గేటుకాడనే సస్తరు. సార్లముందు కూకోరాదు. సార్లముందు బీడీలు తాగరాదు. సార్లు రాకుంట పండరాదు. ఇచ్చేది ఎయ్యి రూపాయలు అనేది కోటిమాటలు. పేమగా ఒక్కడూ మందలీడు. అస్సలికి దర్వాజలే తియ్యరు. పనోల్లు గదమల దగ్గర్నే సావాల'.

పట్నం మీని కోపం కసి బాధ అంతా ఎల్లగక్కింది.

ఈ గోసంతా ఒక ప్రపంచమైతే, బుచ్చిగాని సుస్తీ ఇతరత్రా మరో ప్రపంచం...

** ** **

బుచ్చిగాని శరీరం అంతా పందితోలు మాదిరి కఱ్ఱంగైపోయింది. అందరికీ అందరూ దూరంగ జరగబట్టె. ఒకటే గోకుడు. గోకిగోకి ఎఱ్ఱంగయ్యింది. పెయ్యి కన్పికుంట గొంగడి కప్పుకునేటోడు. సార్ల ఇండ్ల లోపటికి రానీకపొయ్యేడిది. ఎన్ని మందులు తిన్న తగ్గలే. మనాది మస్తుగా పెరిగిపోయింది. మనిషి మనిషిల లేడు. ఇసంటి సమయాల్లో ఎటో అటు పొయ్యే అలవాటు చిన్నప్పట్నుంచి బుచ్చయ్య కుంది. ఒకసారి ఎప్పుడో ఏదో లారీలో కడపకెళ్ళి ఆడ్నుంచి కందిమల్లా యిపల్లి నడుచుకుంట పోయిండు.

ఒక సాయంత్రం ఒక సారు పదివేల రూపాయలు ఇచ్చిపంపిండు. అంతే నడుచుకుంట నేరుగ సికింద్రాబాదు స్టేషనుకు బోయిండు. మూడు రాత్రులు స్టేషన్లనే పండిండు. ఎవరో దుప్పటి దొబ్బేసినారు.



విపరీతమైన చలి. స్టేషన్ల పోలీసులు ఉండనివ్వరు. పండనివ్వరు. అసంటికీ అసంటికీ జరుగుతనే ఉండాల. ఒక్కరాత్రి కూడ కంటినిండ నిద్రలే. కడుపునిండా తిండిలే. డబల్‌రోటీ, టీలు. చద్దమనుకున్నడు. ధైర్నం సాల్ల. ఒకటే వర్షం. కూసోను కూడా జాగలే.

కష్టంగుంది. ఏం చేయాల్నో తెలవటంల.

గోడమీద తెలుగులో న్యూఢిల్లీ అని రాసుంది. టిక్కట్టు కొని ఢిల్లీ పోయిండు. విపరీతమైన చలి. తెలుగు మనిషే కన్పించల. పోలీసోల్లు కూర్చోనిస్త లేరు. ఆకలి. బయటకు పోయి వద్దామనుకుంటె తిరిగి ఈ స్టేషను చిక్కుతదో లేదో అనే భయం. భయం భయంగానే ఆ స్టేషన్లో మూడు రాత్రులన్నడు. కూసునే కునుకు తీస్తున్నడు. ఒకరోజు ఒక పోలీసోడు 'అరేయ్ ఇదరావ్' అన్నడు. అంతా చెక్ చేసిండు. డబ్బుల కట్ట గుంజుకున్నడు. బుచ్చయ్య ఏడ్చిండు. పోలీసోడు లాటీతో కొట్టిండు. బుచ్చయ్య ఎఱ్ఱిబాగులోడు. పోలీస్ కతర్నాకోడు. బుచ్చయ్యకు హిందీ రాదు. ఢిల్లీ పోలీసుకు తెలుగు రాదు.

'పైస పైస' అని ఏడ్చిండు.

'దిమాక్ కరాబ్, పాగల్, పిక్‌పాకెట్' అని తిట్టిండు. ఆకరికి సికింద్రాబాద్ టిక్కట్టు కొని, జేబీలో నూకి రైలెక్కించిండు. ఒక్కపైసా ఇవ్వలేదు. వాడు దొబ్బిన డబ్బుల కట్టలో ఎన్ని రూపాయలున్నవో కూడా బుచ్చయ్యకు తెల్వదు. ఎంచుదామంటే ఎప్పుడూ మనుషులే ఉంటిరి. రైల్లో ఎవరన్న, మిగిలిన అన్నం బెడ్తే తిన్నడు. రైలుదిగి నేరుగా అపార్టుమెంటుకొచ్చిండు. డబ్బులిచ్చిన సారు పోలీసుస్టేషనుకు నూక్కపోయిండు. అక్కడ పోలీసోల్లు మంచిగ తోమినారు. నాచమ్మ, సారు కాల్లట్టుకుని రెండుదినాల్లో డబ్బులు వాపసు ఇస్తమని చెప్పి బుచ్చయ్యను విడిపిచ్చుకుంది. ఇంట్ల నుంచి సిగ్గయి బుచ్చయ్య బైటికే రాల. పెనిమిటి బతికున్నప్పుడు చేయించిన చెవుల కమ్మలమ్మి సారుకు కట్టేసింది. ఉద్యోగం ఊడల. బుచ్చిగాని స్వచ్ఛమైన అమాయకత్వం చూసి ఏదో చేసిండులే అని ఒదిలేసిన్రు. ఢిల్లీ పోయినప్పుడు నాచమ్మే అపార్టుమెంటు పనులు చూసుకున్నది. గా పద్దినాలు బుచ్చయ్య గురించి ఎవరడిగినా 'ఆ ముదరస్టపు నంజికొడుకు ఎటు పోయిండో తెల్వకపాయె. సచ్చిండో బతికిండో తెల్వకపాయె. కూలినాలి చేసుకునే టోల్లం. ఈడి భరోసాతో పట్నం ఎల్లొచ్చి ఇరుక్కున్నం' అని తిట్టేది.

# పెద్ద మేడ

**రామారావు:** నాకు పేకాట అంటే చాలా ఇష్టం. పేక ఆడి నేను పెద్ద మేడ కట్టాను. మీరేం కట్టారు.

**అప్పారావు:** చిన్న గుడిసె కట్టాను.

**రామారావు:** అదేమిటి?

**అప్పారావు:** అవును. నాకూ పేక ఆడటం అంటే ఇష్టం. దానికి మా తాత, నాన్న సంపాదించిన కోటలాంటి మేడ, పొలం అయిపోయాయి. చిన్న గుడిసె కట్టాను.



జరసేపాగి, 'యాడున్నడో నా బిడ్డ. తింటన్నడో, లేదో. పంటన్నడో, లేదో...' అని ఏడ్చేది.

** ** **

బుచ్చిగాని జీవితం ఊర్ల ఉన్నప్పుడు హాయిగానే గడిచింది. పట్వారి తాన తూముడు గింజల జీతానికున్నడు. పశుల్ని మేపకరావాల. గొడ్లకొట్టంలో పేడపన్లు, కుడితిపన్లు చేయాల. మధ్యమధ్యన పొలంపన్లు, పట్వారిచెప్పే చిల్లరమల్లర పన్లు చెయ్యాల. జీతం గింజలు సరిపోకపొయ్యేడిది. ఐనా చేసిండు. పట్వారి ట్రాక్టరు కొన్నంక పనులన్ని తగ్గిపోయినయ్. బుచ్చిగాడ్ని పన్లోకెల్లి ఎల్లగొట్టిండు కాలంలేదు. చేసేదానికి పన్లేక పట్నం నూక్కొచ్చిండు.

'వాళ్ళు పల్లెటూరు పిల్లాలు
వాళ్ళు పట్నాలు చేరుతరన్నా
ఇది నిజమంటు నిజమురన్నా
ఇది బ్రహ్మంగారి కాలజ్ఞానమురన్నా'

తత్వాన్ని పాడుకుంట హైదరాబాద్ చేరిండు.

మట్టిపన్లు. సుతారిపన్లు, చిల్లరచిల్లర పన్లు చేసిండు. అడ్డమీన కూలీలు జాతర లెక్కయిగ్రను. సరింగ పనులు దొరక్కపోయేవి. కొన్ని డబ్బులు జమ అవంగనె ఊర్లకొచ్చి పడ్తుండె. తల్లిచెల్లి కులంపని చూసుకుంట, పొలం పనులకు వెళ్తా ఊర్లనే ఉంటిరి. తాము బట్టలుతికే కాపోల్లు, కోమటోల్లు రాత్రికింత అన్నంకూర పెడుతుంటిరి. ఆడికాడికి సదురుకుంట ఎట్లనో బతుకుతుంటిరి. బుచ్చయ్య ఊర్ల ఉన్నప్పుడు పగలు గింత కల్లుబొట్టు తాగుడతు. గౌన్ల దోస్తుల్తోని చెట్లెంట, పుట్లెంట బీడీలు తాక్కుంటు కుశాల్‌గా గడుపుతడు.

రాత్రుళ్ళు బువ్వ తిన్నంక పంతులుగారింటికి చేరుతడు. భజన్లు చేసుకుంట, కీర్తనలు పాడుకుంట, ఆటల ఏషాలు నేర్చుకుంట మధ్యరేతిరిదాక గడుపుతడు.

నెత్తికి ఐదు రూపాయలేసుకుంటే ఒక ఆట ఆడేది.

బల్లపీటల్తో స్టేజీ వేసుకునేది. రంగులు కొనుక్కొచ్చి వాళ్ళే పూసుకునేది. అందరికి అందరూ పనిమంతులే.

కరంటుపనులు, మేకప్ పనులు అన్ని వాళ్ళే చేసుకునేది.

రోజూ రాత్రి పన్నెండు గంటలదాక నేర్చుకునేటోళ్ళు. పూరాగా వచ్చాక ఆటాడేవాళ్ళు. ఊరంతా వచ్చి చూసేటోల్లు.

నాచమ్మ బుచ్చిగాడి ఏ ఏషమైన మురుసుకుంట చూసేది. ఊర్ల యావన్మంది వచ్చేరు. పంతులు ఆట నేర్పించారు. ఆయన పడ్ల కమ్మ రాయన. మాల మాదిగోల్లకు వేరే మేళం ఉంది. వాళ్ళు ఎల్లమ్మాట, అంజమ్మాట ఏసేది. వీళ్ళు బ్రహ్మంగారాట, మల్లికార్జునుడి ఆట, బాలనాగమ్మ, చంద్రహాస, అల్లిరాణి, చిడతల రామాయణం ఏసేది.

యక్షగానం ఎక్కువగా ఒక రాత్రే ఆడేది. రెండు రాత్రులాటలు, మూడు రాత్రులాటలు కూడా ఏసేది. తొమ్మిది నుంచి తెల్లారిందాకా నడిచేవి. సినిమాలొచ్చినయి. దేశానికొకల్లయినరు.

బుచ్చయ్య మల్లికార్జునుడిలో ఆడేషం ఏసిండు.

బ్రహ్మంగారి ఆటలో సిద్ధడి ఏషం ఏసిండు.

చాలాచాలా ఏషాలు నేర్చుకున్నడు. బ్రహ్మంగారి ఆట వడ్లోల్లు, కమ్మరోల్లు, కంసలోల్లు ఏస్తేనే ముందరపడ్తదట. వేరేవాల్లు వేస్తే మంచిగ రాదట.

కొన్ని ఆటలప్పుడు కొన్నేషాల వాళ్ళకి 'ఆ' అని కూడ అనరాకపో తుండెనట, వెనకనుంచి డైలాగులు అందించేవాళ్ళు ఉన్నప్పటికి. ఊర్ల మంత్రకాళ్ళుంటరట. ఆటలు ముందర పడకుంట చేస్తరట.

గొల్లభాగవతుల ఆట, అడుక్కుతినే వాళ్ళొచ్చి యేసేది.

ఊర్లపొంటి ఆ ఆట వేసుకుంట పోయేది. గొల్లోల్లు గుంపుకోయాట ఇచ్చేది. బుచ్చయ్య వాళ్ళెనకపడి రెండుమూడు రోజులు తిరిగేది.

ఎప్పటికీ కోటముందే ఈ ఆటలాడేది. ఇప్పుడా కోట పడావు పడింది ఈ విసయాలు మాట్లాడుతున్నా, వింటున్నా బుచ్చయ్యకు సంబరం గుండేది. పట్నంల ఇసంటవేమీ ఉండకపొయ్యేది. మాటాముచ్చటకే మనిషి కరువయ్యేది.

డబ్బులొడిసినాక, తిరిగి పట్నం బస్సెక్కుతుండె. పట్నం చేరంగనె దిగులు కమ్మేది. ఒంటెను సిమెంటు రోడ్లపొంటి ఉరికిపించినట్లనిపించేది. ఊరి చెర్లచేపను మురికి హుస్సేన్‌సాగర్లో నూకినట్లనిపించేది.

వాళ్ళ ఊరతను, ఒకతను గోల్నాక ఇనుప కంపనీలో పనికి కుదిర్చిండు. కొంతకాలం చేసిండో లేదో టైఫాయిడ్ జ్వరం వచ్చింది. గా, కబురందంగానె తల్లి నాచమ్మ ఉరక్కుంట పట్నం వచ్చి తీస్కపోయింది. వాళ్ళమ్మగారి ఊరు దేవరకొండ దవాఖాన్ల చేర్చింది. నలభై ఒక్క దినాలుండింది. తగ్గల. మాడనొప్పని ఏడుస్తుండె. పట్నం తీస్కచ్చి ఉస్మానియాలో ఏసింది. నాల్గునెల్లు గా దవాఖాన్లనే ఉన్నరు. ఎడ్డెడ్డి మాటలు మాట్లాడేటోడు. పాగల్‌పాగల్ పనులు చేసేటోడు. ఎట్టెట్టనో చూసేటోడు. బీడీలు మాత్రం వదలకుంట తాగేటోడు. నాచమ్మ తాక్కుండా కాపలా కాసేది. ఏరగబోయినప్పుడు బీడీలు తాగకుండ పిల్లల్ని కాపలా ఉంచేది. అయినా ఎట్లనో తాగేటోడు. గొంగడి కప్పుకుని లోపట్నే తాగేటోడు.వాడి మతి మతిల లేకుండింది. ఎంత బెట్టూ ఏనుగు మాదిరి తినేటోడు. తలాబ్ కాడనే ఏరిగేటోడు. పక్కబట్టలుతక లేక నాచమ్మ సస్తుండె. ఊకే ముండ నాచమ్మ చెంపమీదికెల్లి ఒక్కటేసింది.

'వాడేరిగితే, నేనేం జేస్త? దాని చేతులు ఇరగ...' అని లోపట తిట్టుకుంది. గప్పటికి ఐదారేండ్లయింది పట్నమొచ్చి. మతి లేకున్న, ఊర్ని మాత్రం మరువకుండె. ఒకటేమాట పదేపదే అంటుండేవాడు.

'ఇంజమూరు పోత. జాత జూస్త. దర్గా బోత. దావుల్‌పీర్లను జూస్త.'

గప్పుడు నాచమ్మ దావుల్‌పీర్లకు పోతును కోసి జెండాతో కందూర్ చేస్తనని మొక్కుకుంది.

ఎప్పటికీ కోటముందే ఈ ఆటలాడేది. ఇప్పుడా కోట పడావు పడింది. ఈ విసయాలు మాట్లాడుతున్నా, వింటున్నా బుచ్చయ్యకు సంబరం గుండేది. పట్నంల ఇసంటవేమీ ఉండకపొయ్యేది. మాటాముచ్చటకే మనిషి కరువయ్యేది.

పెండ్లి చేస్తే ఇసంటి బీమార్లు రావని ఎవరో చెప్పిరి.

పక్కూరమ్మాయిని చూసి పెండ్లి చేసింది. వాళ్ళదో పెంటసంత. పైగా బుచ్చిగాని నరాలు దెబ్బతిని కదలికలే లేకుంటయినయి. గిట్ల మనువ యిందే ఆలస్యం, అట్ల పెటాకులూ ఐపోయినయి. ఎట్లనో తలరోగం పోయింది.

కాని, కాలు మాత్రం కుంటిదయింది. బుర్ర లోపటి నరాల బరువేదో కాలుమీదంగ ఎల్లిపోయిందనిరి.

ఆడోల్లు, పిల్లలు, కుంటిమగాడుగా ఐపోయింది వాళ్ళ కుటుంబం. ఈళ్ళ కట్టం చూడలేకపోయిండు, పట్నంలో ఉన్న వాళ్ళూరి దొర. ఏదో అపార్టుమెంట్ల వాచ్‌మెన్ నౌకరీ వేయించాడు. అగ్గిపెట్టెంత ఇంట్లోకి తల్లి, చెల్లె, చెల్లెపిల్లల్తోని దిగిపోయిండు.

మొత్తానికి ఊర్నిడిసి కుటుంబమంతా పట్నం చేరింది.

అపార్ట్‌మెంట్ తాన కుక్కకావలి కొలువు షురూ అయింది. ఆడోళ్ల ఇండ్లల్ల పనిచేసేది. ఇస్త్రీ బట్టలు జేసేది. అపార్ట్‌మెంట్ పనులు, అందులో నున్న పదిహేను కుటుంబాల బైటిపన్లు బుచ్చయ్య చూసేది. అపార్ట్‌మెంట్ల మెయింటినెన్సు సరిగ్గ లేకుండింది. బోర్ల నీళ్ళు రాకుండె. ఒకటే నీటి లొల్లి. బుచ్చయ్యకు కష్టముంటుండె. పట్నంల ఎవరూ సరింగ మాట్లాడకపొయ్యేది.

(ముగింపు వచ్చేవారం)